మనం
తూర్పు గోదావరి
శుక్రవారం |29|మార్చి | 2019 | పేజీలు : 8

# రెండు రోజుల పాటు క్రీడా దినోత్సవ వేడుకలు

**కాకినాడ, మార్చి 28 (మనం న్యూస్) :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఈనెల 29, 30వ తేదీలైన శుక్రవారం, శనివారం నాడు యుసిఇకె జెఎన్‌టియుకె క్రీడా మరియు కళాశాల దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు యూనివర్శిటీ పిఆర్‌ఓ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం జరిగే క్రీడా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ విచ్చేస్తారన్నారు. అలాగే శనివారం సాయంత్రం జరిగే కళాశాల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు హాజరవు తారన్నారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.పి.సుబ్బారావు అధ్యక్షతన జరిగే ఈ వేడుకలను యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ పర్యవేక్షిస్తా రని, యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్, సిఎస్ఈ ప్రొఫెసర్ డా.ఏ.కృష్ణమోహన్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరి స్తారన్నారు.